
రోడ్డు ప్రమాదంలో ఇద్దరి దుర్మరణం 8లో..

వ్యవసాయ రంగానికి చట్టబద్ధత కల్పించాలి 8లో..



రహదారులే కల్లాలు

- లక్ష్యం నెరవేరని నిర్మాణాలు
- ప్రమాదాలకు నెలవుగా రోడ్లు
- వ్యవసాయ ఉత్పత్తుల ఆరబోతతో వాహనచోదకులకు ఇక్కట్లు
- జిల్లాలో కల్లాల లక్ష్యం 3,102... నిర్మించింది 829 మాత్రమే

జగిత్యాల, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): వరి, మొక్కజొన్న తదితర పంటల ఆరబోతకు రహదారులే కల్లాలుగా మారుతున్నాయి. పంట దిగుబడులను ఆరబోసుకోవడానికి ప్రభుత్వం కల్లాల నిర్మాణానికి గతంలో రాయితీని ప్రకటించగా సరైన ప్రచారం లేక పోవడం వల్ల రైతులు సద్వినియోగం చేసుకోలేక పోయారు. జిల్లాలో ప్రతీ సంవత్సరం వానాకాలం, యాసంగి సీజన్‌లలో వరి, మొక్కజొన్న, సోయా తదితర పంటలు కోయగానే రోడ్లపై ఆర బెట్టడం అనవాయితీగా మారుతోంది. రాత్రి పగళ్లు రహదారులపైనే కుప్పగా పోసి ఆరబెట్టుతుండడంతో వాహనదారులు చీకట్లో గుర్తించలేకపోతున్నారు. ప్రతీ సీజన్‌లో పదుల సంఖ్యలో గాయపడడం, ఒకరిద్దరు ప్రాణాలు కోల్పోతుండడం జరుగుతోంది. కోసిన పంటను ఆరబెట్టుకునేందుకు సిమెంటు కల్లాలు నిర్మించేదుకునేందుకు ప్రభుత్వం అవకాశ మిచ్చింది.

ఉపాధి హామీ పథకం ద్వారా వీటిని పూర్తి చేసేందుకు గ్రామీణాభివృద్ధి శాఖ, ఈజీఎస్, పంచా యతీ రాజ్ శాఖల సమన్వయంతో నిర్వహించడానికి నిర్ణయించారు. కల్లాల పరిమాణాలను బట్టి రూ. 60 వేల నుంచి రూ. 85 వేల వరకు బిల్లులు ఇచ్చేలా ప్రణాళికలు రూపొందించారు. రైతులకు ఆసక్తి ఉన్నప్పటికీ గ్రౌండింగ్ చేయడంలో నిర్లక్ష్యం, బిల్లులు సకాలంలో చెల్లించడంలో అలసత్వం కారణంగా పనుల్లో ఆశించిన మేరకు పురోగతి రాలేదు. నెలల తరబడి నీరక్షించలేక రైతులు వాటి జోలికి పోవడం లేదు. దీనికి తోడు ఈజీఎస్ నిబంధనలకు విరుద్ధంగా రాష్ట్రంలో కల్లాలు నిర్మిస్తున్నారని కేంద్ర ప్రభుత్వం వాటిని నిలిపివేస్తూ నిబంధనలు సవరించింది. దీంతో కల్లాలపై అన్నదాతల్లో ఆశలు ఆవిరయ్యాయి.

ఇప్పుడిప్పుడే చేతికి వస్తున్న దిగుబడులు..

యాసంగిలో సాగు చేసిన దిగుబడులు ప్రస్తుతం చేతికి వస్తున్నాయి. వరి ధాన్యం, మొక్కజొన్న, సోయా వంటి పంటలను గత్యంతరం లేని పరిస్థితుల్లో రహదారులపై పోస్తున్నారు. ధాన్యం ఆరబెట్టుకోవడానికి సరిపడా సిమెంట్ కల్లాలు లేకపోవడంతో రైతులు రోడ్లపై ఆరబెట్టుకుంటున్నారు. మరికొందరు రైతులు కల్లాలు నిర్మించుకున్నప్పటికీ తక్కువ విస్తీర్ణంలో ఉండడంతో దిగుబడులు ఆరబెట్టడానికి అవి సరిపోక మళ్లీ రహదారుల పైనే ఆరబోస్తున్నారు. జిల్లాలో పలు ప్రాంతాల్లో ఎక్కడా చూసినా రహదారులు ఒక వైపుకు పంట దిగుబడులను పరుచుకొని కనిపిస్తున్నాయి. సరకు చివర ప్రమాదకరంగా రాళ్లు పెడుతున్నారు. టార్పాలిన్‌లు కప్పి ఉంచడంతో రాత్రి వేళ సంబంధిత రహదారి గుండా కన పడక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.


బిల్లుల చెల్లింపులు ఇలా..

రైతులు తమ పంట పొలాల వద్ద కల్లాలు నిర్మించుకుంటే ప్రభుత్వం ఒక్కో యూనిట్‌కు కొంత డబ్బులను అందజేస్తోంది. 8.33 మీటర్ల పొడవు, 6.0 మీటర్ల వెడల్పుతో నిర్మాణమయ్యే కల్లాలకు ఒక్కో యూనిట్‌కు రూ. 56 వేలు, 8.0 మీటర్ల పొడవు, 7.5 మీటర్ల వెడల్పుతో నిర్మాణమయ్యే కల్లాలకు ఒక్కో యూనిట్‌కు రూ. 68 వేలు, 10 మీటర్ల పొడవు, 7.5 మీటర్ల వెడల్పుతో నిర్మాణమయ్యే కల్లాలకు ఒక్కో యూనిట్‌కు రూ. 85 వేలు ప్రభుత్వం అందిస్తోంది. కల్లాల నిర్మాణం నిబంధనలకు వ్యతిరేకంగా ఉందని 2021-22 ఆర్థిక సంవత్సరంలో వాటి నిర్మాణాలను అధికారులు నిలిపివేశారు. దీంతో సిమెంట్ కల్లాల నిర్మాణాలు ఆగిపోయాయి. పలువురు నిర్మించుకున్నప్పటికీ బిల్లులు రావడం లేదని అన్నదాతలు అంటున్నారు.

ముందస్తు జాగ్రత్తలతోనే మేలు...

రైతుల భాగస్వామ్యంతో పలు ప్రభుత్వ శాఖ ఉద్యోగులు సమన్వయంగా వ్యవహరిస్తే ధాన్యం ఆరబోత వల్ల రహదారులపై జరిగే ప్రమాదాలు కొంత వరకు నివారించే అవకాశాలున్నాయి. వ్యవసాయ శాఖ గ్రామాల వారీగా ధాన్యం దిగుబడులపై అంచనా వేసి ఆరబోయడానికి ముందే ప్రణాళికలు రూపొందించాలి. వ్యవసాయశాఖ అందించిన సమాచారం వల్ల రెవెన్యూశాఖ ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టి సారించాలి. ఖాళీ స్థలాలను ఎంపిక చేసి చదును చేయించాలి. రైతులు ధాన్యం ఆరబెట్టుకోవడానికి అనువుగా స్థలాలను మార్చాలి.

రహదారులపై రైతులు ధాన్యం ఆరబోయాల్సి వస్తే పంచాయతీ రాజ్‌శాఖ ఆ ప్రాంతాల్లో కనీసం వీధి దీపాలు ఏర్పాటు చేసి కుప్పలు కనిపించేలా చర్యలు తీసుకోవాలి. ట్రాన్స్‌కో అధికారులతో సమన్వయం చేసుకొని తాత్కాలిక విద్యుత్ సరఫరా వ్యవస్థ ఏర్పాటు చేయాలి. రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకున్నప్పుడు జరిగే పరిణామాలను పోలీసు శాఖ రైతులకు, వాహన చోదకులకు వివరించి అవగాహన కల్పించా లి. తప్పనిసరి పరిస్థితుల్లో రోడ్లపై ధాన్యం ఆరబోస్తే కనీసం సూచిక బోర్డులు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలి. రైతులు చీకటి పడిన తదుపరి ధాన్యాన్ని రోడ్డుపై కాకుండా పక్కకు కుప్పగా పోసు కునేలా ప్రోత్సహించాలి. సంచులు, కుప్పలు వాహన చోదకులకు కనిపించేలా రేడియం స్టిక్కర్లను ఏర్పా టు చేయాలి. ఇలా పలు ప్రభుత్వ శాఖల ఉద్యోగులు, రైతులు సమన్వయంతో పలు జాగ్రత్తలు తీసుకుంటే కొంత వరకైనా ప్రమాదాలు అరికట్ట వచ్చని వాహన చోదకులు అంటున్నారు.



జిల్లాలో సిమెంట్ కల్లాల నిర్మాణాల తీరు..

జిల్లా వ్యాప్తంగా 3,012 సిమెంట్ కల్లాలు నిర్మించాలని నిర్ణయించారు. ఇందులో కేవలం 829 సిమెంట్ కల్లాల నిర్మాణాలు పూర్తయ్యాయి. జిల్లా వ్యాప్తంగా మంజూరైన కల్లాల నిర్మాణానికి రూ. 24.40 కోట్లు అవసరమవుతాయని అంచనా వేశారు. నిర్మా ణం పూర్తయిన కల్లాలకు రూ. 3.09 కోట్లు వ్యయం చేశారు. జిల్లాలో అత్యధికంగా ఇబ్రహీంపట్నం మం డలంలో 185 కల్లాలు, అత్యల్పంగా బుగ్గారంలో 5 కల్లాల నిర్మాణాలు జరిగాయి. ఇబ్రహీంపట్నం మండలంలో 185, మెట్‌పల్లిలో 80, కొడిమ్యాలలో 62, మేడిపల్లిలో 59, కోరుట్లలో 56, మల్లాపూర్‌లో 55, మల్యాలలో 52, కథలాపూర్‌లో 49, జగిత్యాల రూరల్‌లో 44, రాయికల్‌లో 38, వెల్గటూరులో 30, సారంగపూర్‌లో 21, బీర్‌పూర్‌లో 21, జగిత్యాలలో 20, ధర్మపురిలో 18, పెగడపల్లిలో 18, గొల్లపల్లిలో 16, బుగ్గారంలో 5 సిమెంట్ కల్లాల పనులు పూర్తయ్యాయి.

రహదారులపై ఆరబోసిన ధాన్యం

రైతులకు అసౌకర్యం కలుగకుండా చూడాలి

అడిషనల్ కలెక్టర్ రాంబాబు



రైస్ మిల్లును పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్

కొడిమ్యాల, ఏప్రిల్ 12 : వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండ చూడాలని అడిషనల్ కలెక్టర్ పి.రాం బాబు అన్నారు. శుక్రవారం మండలంలోని తిర్మాలాపూర్, మల్యాల మండలంలోని రామన్నపేట వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను అడిషనల్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సంబందిత కొనుగోలు దారులతో మాట్లాడుతూ నాణ్యమైన వరిధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. ప్రస్తుత్తం ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున కేంద్రాల వద్ద తాగు నీటి సౌకర్యం, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలన్నారు. అడిషనల్ కలెక్టర్ వెంట మల్యాల సివిల్ సప్లై డీటీ శ్రీనివాస్, మల్యాల సివిల్ సప్లై ఇన్‌స్పెక్టర్ స్వామి, తిర్మాలాపూర్ సీవో కుర్షీద్, సింగిల్ విండో సిబ్బంది, రైతులు ఉన్నారు.

వరి ధాన్యాన్ని త్వరగా దిగుమతి చేసుకోవాలి

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చిన ధాన్యాన్ని రైస్ మిల్లర్లు త్వరగా దిగుమతి చేసుకోవాలని అడిషనల్ కలెక్టర్ రాంబాబు అన్నారు. శుక్రవారం మండలంలోని చెప్యాల, నమిలికొండ గ్రామ శివారులోని లక్ష్మీసరస్వతి ఇండస్ట్రీస్, దత్త సాయి ఇండస్ట్రీస్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ రైస్ మిల్లర్లు ప్రభుత్వానికి చెల్లించాల్సిన ఖరీఫ్ సీజన్ 2023-2024కు సంబంధించిన సీఎంఆర్ త్వరగా పూర్తి చేయాలన్నారు. రబీ సీజన్ 2023-2024 యాసంగికి సంబంధించిన ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చిన వరి ధాన్యాన్ని త్వరగా దిగుమతి చేసుకుంటూ ట్రక్ సీట్లను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు.

జెండా గద్దె పైపులు ధ్వంసం



పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న బీజేపీ నాయకులు

జగిత్యాల టౌన్, ఏప్రిల్ 12 : జిల్లా కేంద్రంలోని నటరాజ్ చౌరస్తాలో ఉన్న బీజేపీ జెండా గద్దెకు ఉన్న పైపులను గుర్తు తెలియని వ్యక్తులు గురువారం రాత్రి ధ్వంసం చేశారు. తీవ్రంగా పరిగణించిన బీజేపీ నాయకులు శుక్రవారం పట్టణ పోలీసులను కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముద రాజు మాట్లాడుతూ జెండా గద్దె ధ్వంసం చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో నాయకులు సిరికొండ రాజన్న, గాదాసు రాజేందర్, ఇట్యాల రాము, చిట్యాల రమేష్, నరసింహ, భాస్కర్, ఉమేందర్, మనోజ్ ఉన్నారు.

ఐకేపీ కొనుగోలు కేంద్రాల సందర్శన



అంతర్గాం ఐకేపీ కేంద్రంలో నాణ్యత ప్రమాణాలను పరిశీలిస్తున్న అధికారులు

జగిత్యాలరూరల్, ఏప్రిల్ 12 : జగిత్యాల అర్బన్ మండలం అంబారిపేట, రూరల్ మండలం తాటిపల్లి, అంతర్గాం ఐకేపీ వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను జగిత్యాల మండల సివిల్ సప్లై అధికారి వరప్రసాద్, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ మహేశ్వర్‌రావు సందర్శించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని కొనుగోలు కేంద్రాల్లో గోనె సంచులు అందుబాటులో ఉంచామని తెలిపారు. రైతులు తప్పనిసరిగా ఆధార్‌కార్డు, పట్టా పాసుబుక్, బ్యాంక్ ఖాతా జిరాక్స్ కాపీలు కేంద్రం వారికి ఇచ్చి తప్పనిసరిగా పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. నాణ్యత ప్రమాణాల ప్రకారం తూకం వేయాలని నిర్వాహకులకు సూచించారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం సేకరణ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం ఓదెల గంగాధర్, సీసీలు గంగారాం, విద్యాసాగర్, వివోఏలు విజయ, పావని, శేఖర్, హారిక, కేంద్రాల నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

జగిత్యాలరూరల్, ఏప్రిల్ 12 : జగిత్యాల రూరల్ మండలంలోని పొలాస సబ్‌స్టేషన్, లక్ష్మీపూర్ సబ్ స్టేషన్ పరిధిలోని జాబితాపూర్, లక్ష్మీపూర్, జాబితాపూర్, ధర్మారం, పొలాస, గుల్లపేట, అనంతారం, గ్రామాల్లో విద్యుత్ మరమ్మత్తులు జరుగుతున్న దృష్ట్యా ఆయా గ్రామాలకు విద్యుత్ సరాఫరాను నిలిపివేస్తామని ఏఈ సుందర్ తెలిపారు. శనివారం మధ్యాహ్నం 3.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని వినియోగదారులు సహకరించాలని కోరారు.

కొడిమ్యాల : మండల కేంద్రంతో పాటుగా రామకిష్టాపూర్, కొండాపూర్, చింతల్లపల్లి గ్రామాల్లో శనివారం మధ్యాహ్నం 3 గంటల నుంచి 6 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు ఏఈ ఆర్. రఘునాథ్ తెలిపారు. శుక్రవారం ఏఈ విలేకరులతో మాట్లాడుతూ కొడిమ్యాల విద్యుత్ సబ్ స్టేషన్‌లో మేన్టనెన్స్ పనులు ఉన్నందున సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.

గాలికుంటువ్యాధి నివారణ టీకాలు సద్వినియోగం చేసుకోవాలి

జగిత్యాలరూరల్, ఏప్రిల్ 12 : ఉచితగాలికుంటువ్యాధి నివారణ టీకాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని జగిత్యాల రూరల్ మండల ప్రత్యేకాధికారి భోనగిరి నరేష్ అన్నారు. శుక్రవారం పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గాలికుంటునివారణ టీకాలను వేశారు. ఈకార్యక్రమంలో వెటర్నరీ లైవ్‌స్టాక్ అధికారి కందుకూరి పూర్ణచందర్, కార్యాలయ సిబ్బంది రాజు, గంగయ్య, అనిత, వెంకటమ్మ, పంచాయతీ కార్యదర్శి అజయ్, గ్రామ కారోబార్, పాడిరైతులు పాల్గొన్నారు.

అంజన్న ఆలయానికి విరాళం

పెగడపల్లి, ఏప్రిల్ 12 : మండలంలోని బతికెపల్లి కొచ్చెరువు గట్టు హనుమాన్ ఆలయానికి మండలంలోని వెంగళాయిపేట గ్రామానికి చెందిన చెట్ల సుజాత కిషన్ దంపతులు శుక్రవారం రూ. 10,116లు విరాళం కమిటీ సభ్యులు, అర్చకులకు అందజేశారు. ఆలయ అభివృద్ధి నిర్మాణ పనులకు గాను విరాళం అందజేస్తున్నట్లు కిషన్ తెలిపారు. కార్యక్రమంలో చెట్ల కిషన్‌తో పాటు నాయకులు బుర్ర రాములు గౌడ్, ఒరుగల శ్రీనివాస్, భాస్కర్, తిరుపతి, అంజిరెడ్డి పాల్గొన్నారు.

తెలంగాణలో రైతుల పరిస్థితి దుర్భరం

- ధాన్యం తెచ్చి 15 రోజులైనా కొనుగోళ్లు జరపరా?
- వంద రోజులు దాటుతున్నా ఆరు గ్యారంటీలు అమలు చేయరేం
- బీజేపీతోనే రైతుల జీవితాల్లో వెలుగు
- కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ ఫైర్



వరి ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలిస్తున్న ఎంపీ సంజయ్ కుమార్

కథలాపూర్, ఏప్రిల్ 12 : గత బీఆర్ఎస్ ప్రభుత్వం కంటే ప్రస్తుతం తెలంగాణలో రైతుల పరిస్థితి దుర్భరంగా మారిందని మోసాలకు కాంగ్రెస్ కేరాఫ్ అడ్రస్‌గా తయారైందని కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కుమార్ ఆరోపించారు. మండలంలోని పోతారం మాజీ సర్పంచ్ ధర్మపురి జలందర్ సహా 50 మంది బీఆర్ఎస్ నుంచి బీజేపీలో చేరగా వారిని పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం కథలాపూర్‌లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణలో పాలకులు మారారే తప్ప రైతుల తలరాతలు మాత్రం మారలేదన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు తెచ్చి 15 రోజులు గడుస్తున్నా ఎందుకు కొనుగోళ్లు జరపడం లేదని ప్రశ్నించారు. గత ఎన్నికల్లో రైతులకు రు. 2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా కింద ఎకరానికి రు. 15 వేలు, క్వింటాల్ ధాన్యంకు రు. 500 బోనస్, కౌలు రైతులకు రు 15 వేల చొప్పున ఇస్తామని కాంగ్రెస్ పార్టీ నమ్మించి మోసగించిందని చెప్పారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోపే ఆసరా పింఛన్ రు. 4 వేలు, మహిళలకు రు. 2500ల చొప్పున అందిస్తామని చెప్పి అధికారంలోకి రాగానే చేతులెత్తేసినట్లు విమర్శించారు. రు. 2 లక్షల రుణమాఫీ చేయని ప్రభుత్వం రు. 3 లక్షల వడ్డీలేని రుణాలు ఎలా ఇస్తారని అన్నారు. అకాల వర్షాలు, నీటి కొరతతో పంటలు దెబ్బతిని ఆయోమయంలో ఉన్న రైతులను ఆదుకోకపోగా కొద్దో గొప్పో వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసే నాథుడేలేడని చెప్పారు. ఆకాశంలో మబ్బులు కమ్ము కుంటున్నందు వల్ల రైతాంగం ఆందోళన చెందుతుంటే కాంగ్రెస్ సర్కారులో చలనం లేదన్నారు. కేంద్రంలో మరోసారి నరేంద్రమోదీ నేతృత్వంలో అధికార పగ్గాలు బీజేపీ చేజిక్కించుకోవడం ఖాయమని అన్నారు. అనంతరం అంబారిపేట, సిరికొండ, పోతారం గ్రామాల్లో పలువురికి కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా జగిత్యాల, సిరిసిల్ల జిల్లాల అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణరావు, ప్రతాప రామకృష్ణ, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొడిపల్లి గోపాల్‌రెడ్డి, కంటె సత్యనారాయణ, దశరథరెడ్డి, ఆనందరెడ్డి, జలందర్‌రెడ్డి, మారుతి, వినోద్‌రెడ్డి ఉన్నారు.

రిటైర్మెంట్ వయస్సుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి

జగిత్యాల, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగుల రిటైర్మెంట్ వయస్సుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తిరుక్కోవెల శ్యామ్ సుందర్, అంబటి భూమేశ్వర్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక విలేకరులతో వారు మాట్లాడారు. ఉద్యోగుల వయస్సు 61 ఏళ్లు కానీ 33 ఏళ్ల సర్వీసు పూర్తి చేసుకుంటే కానీ రిటైర్మెంట్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ప్రచారం జరుగుతోందన్నారు. పార్లమెంట్ ఎన్నికల మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉన్న సందర్భంలో విధాన పరమైన నిర్ణయాలు తీసుకునే అధికారం మంత్రి వర్గానికి గానీ, అధికారులకు గానీ ఉండదని చెబుతున్నారన్నారు. అసత్యపు అంశాలను ప్రచారం చేస్తుండడం వల్ల ఉద్యోగుల్లో గందరగోళం నెలకొంటుందన్నారు. సర్వీసును 33 ఏళ్లకు పరిమితం చేయడం సమంజసం కాదన్నారు. ఈ అంశంపై స్పష్టత ఇవ్వాలని కోరారు.

అలయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు బాలచంద్రన్



క్లబ్ సభ్యులచే ప్రమాణ స్వీకరం చేయిస్తున్న ఇంటర్నేషనల్ అధ్యక్షుడు బాలచంద్రన్

కోరుట్ల, ఏప్రిల్ 12 : సామాజిక సేవలో అలయన్స్ క్లబ్ సేవలో అభినందనీయమని క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు బాలచంద్రన్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని సీనారే కళాభవనంలో జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకరణ మహోత్సవంలో ఇంటర్నేషనల్ గవర్నర్ బాలచంద్రన్ పాల్గొన్నారు. జిల్లా గవర్నర్‌గా కటకం సురేందర్, జిల్లా ఉపగవర్నర్‌గా కైలాస నాగేశ్వర్ రావు, జిల్లా క్యాబినెట్ సెక్రటరీగా పాటిల్ దరందీప్, క్యాబినెట్ ట్రెసరర్ గా బెల్లాల ఎల్లారెడ్డి, జిల్లా పబ్లిక్ రిలేషన్ అఫీసర్గఆ కటకం రాజశేఖర్‌లతో ప్రమాణ స్వీకారం చేయించిన బాలచం ద్రన్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు బాల గంగాధర్‌శాస్త్రి, కటకం రాజేంద్రప్రసాద్, వీఎం రావు, మధుసుదన్ పాల్గొన్నారు.

విద్యుత్ తీగలు తగిలి ఆవు మృతి

ధర్మపురి, ఏప్రిల్ 12: ధర్మపురి మండలంలోని కొసునూర్‌పల్లె గ్రామంలో శుక్రవారం విద్యుత్ తీగలు తగిలి ఆవు మృతి చెందింది. గ్రామంలో మెయిన్ తీగలు తెగిపోవడం వల్ల ఆవుకు షాక్ తగిలి మృతి చెందింది. ఆవు విలువ రూ 40,000 వరకు ఉంటుంది. బాధితుడు గణేష్ ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

పేకాటరాయుళ్ల పట్టివేత

మెట్‌పల్లి రూరల్, ఏప్రిల్, 12 : పట్టణంలోని మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో పేకాడుతున్న వారిని ప ట్టుకున్నట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు. శుక్రవారం పట్ట ణంలో సిబ్బందితో పెట్రోలింగ్ చేస్తుండగా వ్యవసాయ మార్కెట్ యార్డులో 12మంది పేకాట ఆడుతున్నారని సమాచారం మేరకు దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ఇందులో 8 మందిని ఆరెస్టు చేయగా మరో నలుగురు పారిపోయినట్లు తెలిపారు. పేకాట ఆడుతున్న వారి వద్ద నుంచి రూ. 8150 నగదును స్వాధీనం చేసుకొని 12 మందిపై కేసు నమోదు చేసినట్లు వివరించారు.

మధురలో భవ్యమైన కృష్ణ మందిరం నిర్మిద్దాం

నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్



జగిత్యాలలో మాట్లాడుతున్న ఎంపీ ధర్మపురి అర్వింద్

జగిత్యాల, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): అతి త్వరలో మధుర నగరంలో భవ్యమైన కృష్ణ మందిరాన్ని కట్టుకోవాల్సిన అవసరముందని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. గురువారం రాత్రి జిల్లా కేంద్రంలోని మంచినీళ్ల బావి చౌరస్తా వద్ద గల ఓ హోటల్‌లో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన చాయ్ పే చర్చ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎవరైతే అయోధ్యలో రామ మందిరాన్ని కూల్చి బాబ్రి మజీదు కట్టారో ఆ రాజులే మదురలో కూడా మన కృష్ణ జన్మ స్థానం చరశాలపై పెద్ద మజీదు కట్టారని, పక్కనే కృష్ణ మందిరం ఉందని, కానీ అదికూడ కోర్టులో ఉందని తెలిపారు. కోర్టు ద్వారానే ప్రజాస్వామ్య బద్దంగానే మదురలో భారీ కృష్ణ మందిరం నిర్మించి కృష్ణునికి సైతం న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రతీ భారతీయుడికి ఉందన్నారు. జగిత్యాల గడ్డ మీద జాతీయత భావం ఎక్కువగా ఉంటుందని స్పష్టం చేశారు. మనదంతా మోదీ కుటుంబమని తెలిపారు. ఈ ప్రాంతాన్ని పీఎఫ్ఐ ముక్త్ జగిత్యాలగా మార్చుకుందామన్నారు. ఎందుకు కాంగ్రెస్ ఓటు వేయవద్దో, దశాబ్దాలుగా మనందరిని కాంగ్రెస్ మోసం చేసిందో, కాంగ్రెస్ చేతిలోకి అధికారంలోకి ఏ రకంగా దోచుకుంటారో, మన సంస్కృతిని సంప్రదాయాన్ని కాంగ్రెస్ నాశనం చేసిందో ప్రజలకు తెలుసునన్నారు. అభివృద్ధిలో మోదీతో కాంగ్రెస్ కనీసం సమీపానికి సైతం రాలేరన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో గడిచిన మూడేళ్ల కాలంలో పసుపు బోర్డు తీసుకువచ్చామని, పసుపు మార్కెటింగ్ ఎలా చేయాలో చూపించామన్నారు. బోధన్, నిజామాబాద్, ఆర్మూర్, మెట్‌పల్లి, కోరుట్ల, జగిత్యాల మీదుగా మంచిర్యాల వరకు జాతీయ రహదారిని రూ. 4,100 కోట్లతో వి స్తరిస్తామన్నారు. హైవే విస్తరణలో భూములు కోల్పోతున్న రైతులకు సైతం న్యాయం చేస్తున్నామన్నారు. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో ఏడు రైల్వే ఓవర్ బ్రిడ్జిలు నిర్మించామన్నారు. ప్రతి నిత్యం జగిత్యాల నుంచి ముంబైకి రైలు నడుపనున్నామన్నారు. ఆర్మూర్-ఆదిలాబాద్, బోధన్-బీదర్, ముస్కెడ్ మహారాష్ట్ర నుంచి నిజామాబాద్ మీదుగా కర్నూలు వరకు రైల్వేలైన్ పనులు జరుగుతున్నాయన్నారు. రాజస్థాన్, ఢిల్లీ, అయోధ్య, కాశీ తదితర ప్రాంతాల కు నిజామాబాద్, జగిత్యాల నుంచి రైళ్లను ప్రారంభించాలన్న యోచన ఉందన్నారు. జగిత్యాల నుంచి తిరుపతికి రైలు నడపడానికి ప్రయత్నిస్తున్నా మన్నారు. జగిత్యాల-మంచిర్యాల రైల్వే కనెక్టివిటీ సైతం చేస్తామని హామీనిచ్చారు. జగిత్యాల మామిడి పంటపై అధ్యయనం చేసి రైతులకు లాభాలు వచ్చేలా కృషి చేస్తామన్నారు. నాలుగేళ్లుగా ఎమ్మెల్సీ పదవీ కాలంలో జీవన్ రెడ్డి ఏమీ అభివృద్ధి చేశారో ప్రజలకు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ కుటుంబ పాలన జరుగుతుందని విమర్శించారు. ఈ కార్య క్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు మోరపల్లి సత్యనారాయణ, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రావణి ప్రవీణ్ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

PLOTS FOR SALE
★ Kuda Layout Plots for Sale. Ready to House Construction at Near KITS College, Erragattu Gutta, Ambala Road, HNK. Contact : Srikanth. 7013397258, 8328168015
AJW-188051

PLOTS FOR SALE
★ Kuda Layout Plots for Sale. Ready to House Construction at Near Gorrekunta, Pothurajpally, Warangal. Contact : Srikanth. 7013397258, 8328168015
AJW-18805

WANTED
» SOUS CHEF for Newly Opening Multi -Cuisine Restaurant in VIJAYAWADA, AP (South Indian, Chinese & Continental). Exp: 8 + Years, Qual: Degree, Resume : m3344 b@gmail.com
AJB-182035

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధంలేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా / ఇతరత్రా నమ్మించబడిన / క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు.
పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనలకై సంప్రదించండి
కరీంనగర్ :- సెల్ : 99854 10640
జగిత్యాల :- సెల్: 99854 11262
మెట్‌పల్లి :- సెల్: 70131 42966
వేములవాడ, సిరిసిల్ల :- సెల్: 99854 11063
పెద్దపల్లి :- 95509 00238

SUPER HIT నేడే చూడండి



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

SUPER HIT నేడే చూడండి



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00
GLOBAL CINEMAS RELEASE

పూడ్చిపెట్టిన మృతదేహానికి పోస్ట్‌మార్టం

మానకొండూర్, ఏప్రిల్ 12: మండలంలోని లింగాపూర్ గ్రామంలో పూడ్చిపెట్టిన మృతదేహాన్ని వెలికి తీయించి పోలీసులు పోస్ట్‌మార్టం చేయించారు. వివరాలిలా ఉన్నాయి. లింగాపూర్ గ్రామానికి చెందిన బట్టూరి సంపత్‌కుమార్ (34) పిల్లలు పుట్టడం లేదని ఈ నెల 10న ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు ఈ విషయాన్ని పోలీసులకు తెలుపకుండా 11న మృతదేహాన్ని పూడ్చి పెట్టారు. ఈ సమాచారం పోలీసులకు అందింది. దీంతో శుక్రవారం పోలీసులు గ్రామానికి చేరుకుని సంపత్‌కుమార్ కుటుంబసభ్యులను విచారించారు. సంపత్ ఆత్మహత్య చేసుకున్నాడని నిర్ధారించుకుని పూడ్చిపెట్టిన మృతదేహాన్ని వెలికి తీయించారు. అక్కడికే వైద్య సిబ్బందిని తీసుకొచ్చి పోస్ట్‌మార్టం నిర్వహించారు. అనంతరం మళ్లీ మృతదేహాన్ని పూడ్చిపెట్టారు. సంపత్‌కమార్ తండ్రి రాజేశం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అప్పుల బాధతో ఒకరి ఆత్మహత్య

జగిత్యాలరూరల్, ఏప్రిల్ 12: జగిత్యాల రూరల్ మండలం హబ్సీపూర్ గ్రామానికి చెందిన పూదరి రామయ్య(56) అనే వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు జగిత్యాల రూరల్ ఎస్సై సదాకర్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం రామయ్య తన నూతన ఇంటి నిర్మాణం కోసం రూ. 10 లక్షలు అప్పు చేశాడు. దీనికి తోడు అనారోగ్యకారణాలతో బాధపడుతున్నాడు. దీంతో కొన్ని రోజులుగా అప్పు ఎలా తీర్చాలని మన స్తాపం చెందుతున్నాడు. ఈనేపథ్యంలో గురువారం పురుగులమందుతాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. సమాచారం అందుకున్న బంధువులు రామయ్యను జగిత్యాలలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ . పరిస్థితి విషమించి శుక్రవారం మృతిచెందాడు. రామయ్య భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలి పారు.

నకిలీ ఉద్యోగ నియామక పత్రం

అవాక్కయిన వైద్యుడు..పోలీసులకు ఫిర్యాదు

కోరుట్ల, ఏప్రిల్ 12: నకిలీ ఉద్యోగ నియామక పత్రం చూసి ఓ వైద్యుడు అవాక్కయ్యాడు. ఎన్నికల కోడ్ ఉన్న సమయంలో ఉద్యోగ నియామక పత్రం ఎక్కడి నుంచి వచ్చిందని డ్యూటీలో ఉన్న వైద్యుడు తమ ఉన్నతాధికారులకు సమాచారం అందించాడు. అది నకిలీదిగా గుర్తించి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పట్టణంలోని అర్బన్ హెల్త్ సెంటర్‌లో ల్యాబ్ టెక్నీషియన్‌గా ఉద్యోగ నియామక ప్రతం జిల్లా వైద్యాధికారి పేరుతో కూడిన జాయినింగ్ లేఖను పట్టణానికి చెందిన ఓ మహి ళ శుక్రవారం ఉదయం డ్యూటీలో ఉన్న వైద్యుడు అనిల్‌కు అందించింది. వైద్యుడికి అనుమానం వచ్చి జిల్లా కేంద్రంలోని ఉన్నతాధికారులకు విషయం తెలిపాడు. దీం తో వారు ఎవరికీ ఎలాంటి ఉద్యోగ నియామక పత్రం అందించలేదని అది నకిలీదని తెలపడంతో వైద్యుడు అనిల్ స్థానిక పోలీ సులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు చేరుకుని సంబంధిత మహిళ వద్ద ఉన్న సర్టిపికెట్లను స్వాధీనం చేసు కుని మహిళను పోలీసు స్టేషన్‌కు తరలించారు. కరీంనగర్ పట్టణంలో ఓ ప్రైవేట్ కళాశాలలో పని చేస్తున్న కథలాపూర్ మండలంలోని ఓ గ్రామానికి చెందిన ప్రైవేట్ ఉపాధ్యా యుడు డబ్బులు తీసుకుని నకిలీ ఉద్యోగ నియామక పత్రం ఇచ్చినట్లుగా మహిళ పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు తెలిసింది. దీంతో పోలీసులు ఆ కోణం లో విచారణ చేపట్టాడు. సదరు వ్యక్తి ఇంకా ఎంతమందికి ఇలాంటి నకిలీ నియమక పత్రాలను ఇచ్చాడో వివరాలు రాబడుతున్నారు.

ఎల్‌ఎండీ స్కూల్ కాంప్లెక్స్ నిధుల దుర్వినియోగంపై కేసు నమోదు

తిమ్మాపూర్, ఏప్రిల్ 12: మండలంలోని ఎల్‌ఎండీ స్కూల్ కాంప్లెక్స్ నిధుల దుర్వినియోగం పై కేసు నమోదు చేశారు. కాలనీలో గల జిల్లా పరిషత్ పాఠశాల స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో విధులు నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయులు జీతాలు దుర్వినియోగంపై ఎల్‌ఎండీ పోలీస్ స్టేషన్‌లో ఈ నెల 6న పాఠశాల ప్రధానో పాధ్యాయుడు రాజభాను చంద్రప్రకాశ్ అదే పాఠశాలలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న జి.తిరుమలతో పాటు ఆమె భర్త కె.రాజ్‌కుమార్‌పై ఫిర్యాదు చేశారు. తన సంతాకాన్ని ఫోర్జరీ చేసి తప్పుడు బిల్లులు సృష్టించి ట్రెజరీలో సమర్పించారని, అకౌంట్ నంబర్లు మార్చడం, ఉపాధ్యాయుల వేతనాల నుంచి అధిక చెల్లింపుల రికవరీ పేరిట తనకు తెలియకుండా డబ్బులు వసూలు చేశారని ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై చేరాలు తెలిపారు.

వృద్ధుడి ఆత్మహత్య

కోరుట్ల, ఏప్రిల్ 12 : పట్టణంలోని అల్లమయ్య గుట్ట ప్రాంతానికి చెందిన మోటం సాయిల్ (58) అనే వృద్ధుడు మద్యానికి బానిసై ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం సాయిల్ ప్రతి రోజు మద్యం సేవించి ఇంటికి వచ్చి కుటుంబ సభ్యులు, కాలనీ వాసులతో తరుచుగా గొడవ పడేవాడు. దీంతో కుటుంబ సభ్యులు మద్యం మానేయాలని మందలించారు. దీంతో మద్యం మత్తులో సాయిల్ శుక్రవారం ఉదయం ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సాయిల్ కుమారుడు మధు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

SUPER HIT నేడే చూడండి




వెంకటేశ్వర 70 - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.45am
SHIVA SAI FILMS 9030161717

SUPER HIT నేడే చూడండి



ఆర్తి 70 - సంఘీనగర్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళ సినిప్లెక్స్ - మూసాపేట్ 11.30 am
జెమిని 70 - మంచిర్యాల 11.00,2.00,6.00,9.00
సాయి డీలక్స్ - నర్సాపూర్ 11.00,2.00,6.00,9.00
SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.30,6.00,9.30
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound


విజయవంతమైన 3వ వారం



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.15,2.30,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND



సప్తగిరి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ఐరావతం 70- ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30
First Air Conditioned theatre with Dolby atmos in hyderabad (Single Screen)
రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 2.30,9.30
కుమార్ - కాచిగూడ 11.30,2.30,6.30,9.30
అంజలి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
ఇంద్ర పద్మావతి 70 ఎంఎం - కాచిగూడ 2.30pm
MYTHRI MOVIE DISTRIBUTORS LLP



సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
రాజధాని 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.30,6.30
సినీటౌన్ ఇంద్ర నాగేంద్ర 70 ఎంఎం - కర్మన్‌ఘాట్ 2.15 pm
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

రైతులకు బోనస్ ఇవ్వకుంటే ఊరుకోం

- ఢిల్లీకి పంపడానికి మాత్రం పైసలు ఉంటాయా
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్‌కుమార్

వేములవాడ టౌన్, ఏప్రిల్ 12 : 'ఢిల్లీకి పంపడానికి కాంగ్రెస్‌కు పైసలుంటాయ్.. అభ్యర్థులకు డబ్బులు పంపడానికి పైసలుంటాయ్ కానీ రైతులకు బోనస్ ఇవ్వడానికి మాత్రం పైసల్ ఉండవు' అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్‌కుమార్ ఆరోపించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ మండలం సంకెపల్లి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం పరిశీలించారు. స్థానిక రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాల్లోకి ధాన్యం తీసుకొచ్చి పది రోజులవుతోందని, ఇప్పటికీ కొనడం లేదని, తాలు, తరుగు, తేమ పేరుతో క్వింటాల్‌కు 5 నుంచి 8 కిలోల చొప్పున కోత విధిస్తున్నారని రైతులు బండి సంజయ్ ఎదుట తమ గోడును వెల్లబోసుకున్నారు. అనంతరం బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో రైతాంగం పరిస్థితి అత్యంత దుర్భరంగా మారిందన్నారు. ప్రకృతి వైపరీత్యాలతో పంట నష్టపోతే పరిహారం ఇవ్వడం లేదని, పంట చేతికి వచ్చాక కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకొస్తే సకాలంలో కొనుగోలు చేయకుండా రైతులను ముప్పుతిప్పలు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాలు, తరుగు పేరుతో క్వింటాల్‌కు 5 నుంచి 8 కిలోల మేరకు కోత విధిస్తున్నారని, రైతులను దోచుకుంటున్నా పట్టించుకునే వారు లేరని అన్నారు. దళారీ వ్యవస్థను రూపుమాపుతున్నట్లు, తాలు, తేమ, తరుగు విధానాన్ని రద్దు చేస్తున్నట్లు ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ల ముందు దోపిడీ జరుగుతున్నా ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. రూ.2 లక్షల రుణమాఫీ చేయకుండా రైతులను డిపాల్టర్‌లుగా మార్చి రూ.3 లక్షల వడ్డీలేని రుణం ఎలా అందిస్తారని ఆయన ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో పెనం మీద ఉన్న రైతులు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పొయ్యిలో పడినట్లయ్యిందన్నారు. రాష్ట్రంలో రైతుల పరిస్థితి ఘోరంగా ఉందని, పార్టీలు, ప్రభుత్వాలు మారినా వారి బతుకుల్లో


సంకెపల్లిలో రైతులతో మాట్లాడుతున్న బండి సంజయ్

మార్పు రావడం లేదని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో లేనిపోని హామీలు ఇచ్చి ఓట్లు దండుకుని అధికారంలోకి వచ్చిన తరువాత హామీలు ఇచ్చి గాలికి వదిలేశారని, ప్రజలను మోసానికి గురిచేస్తున్నారని విమర్శించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 12 రోజులు అవుతున్నా ఇప్పటి వరకు ఒక్క ధాన్యపుగింజ కూడా కొనలేదని మండిపడ్డారు. రాజన్న సిరిసిల్లలో 259 కేంద్రాలు ప్రారంభించారని, కొనుగోళ్లు మాత్రం అంతంత మాత్రంగానే ఉన్నాయని అన్నారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి 10 రోజులుగా ఎదురుచూస్తున్నారని, కొనే నాథుడే లేడని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో నిల్వ చేసిన ధాన్యం అకా ల వర్షాలకు దెబ్బతింటుందని రైతులు ఆందోళనకు గురవుతున్నార న్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వ విధానం ఏమిటని ప్రశ్నించారు. కొనుగోలు కేంద్రాల్లో దళారులు ధాన్యం కొనుగోలు చేస్తున్నారని, తరుగు, తాలు, తేమ పేరుతో క్వింటాల్‌కు 7 కిలోల కోత విధిస్తే ప్రభుత్వం ఏం చేస్తోందని మండిపడ్డారు. కొనుగోలు కేంద్రాల్లో కొంత ధాన్యం మిల్లుల వద్దకు వెళ్లాక మిగిలిన ధాన్యంలో త రుగు పేరుతో రైతులను నిలువునా దోచుకుంటున్నారన్నారు. జనగామ లో క్వింటాల్ ధాన్యంకు రూ.1500 నుంచి రూ. 1700కు కొనుగోలు చేస్తూ ఒక్కో క్వింటాల్‌కు రూ.700 నుంచి రూ.800 వరకు నష్టం కలిగిస్తున్నారని అన్నారు. కనీస మద్దతు ధరకు గండికొడుతున్నా ప్రభుత్వం చోద్యం చూస్తోందన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో రైతులకు బోనస్ ఇస్తామని ప్రకటించి ఎందుకు ఇవ్వడం లేదన్నారు. ప్రకృతి వైపరీత్యాలకు పంట నష్టపోతే ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తామని చెప్పి, వేలాది ఎకరాలు అకాల వర్షాలకు నష్టపోతే నయాపైసా సహాయం చేయలేదని అన్నారు. రుణమాఫీ చేస్తామని చెప్పి చేయకపోగా కొత్తగా రైతులకు రుణాలు ఇస్తామని మాయ మాటలు చెబుతున్నారన్నారు. ఉన్న రుణమే మాఫీ కాకపోతే కొత్త రుణం ఎలా ఇస్తారని ఎద్దేవా చేశారు. రైతు భరోసా కింద రైతులకు, కౌలు రైతులకు రూ.15 వేలు ఎందుకు ఇవ్వడం లేదని, రూ. 2 లక్షల రుణ మాఫీ ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. యుద్ధప్రాతిపదికన ధాన్యాన్ని కొనుగోలు చేయా లని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నిస్తే ఇక్కడున్న మంత్రి తనపై అవినీతి ఆరోపణలు చేస్తున్నా రన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య లోపాయికారి ఒప్పందం కుదుర్చుకున్నారని ఆరోపించారు. తాను అధికారంలోనే లేనని, అవినీతి కి ఎలా పాల్పడుతానని అన్నారు. అధికారంలో ఉంది మీరేనని, దమ్ముం టే విచారణ చేపట్టాలని సవాల్ విసిరారు. తనపై ఎన్ని కేసులు పెట్టినా పర్వలేదని, ఇకపై పనికిమాలిన గాలిమాటలు మానుకోవాలని రైతులపై దృష్టిసారించి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట బీజేపీ నాయకుడు చెన్నమనేని వికాస్‌రావు తదితరులు ఉన్నారు

మద్యం పట్టివేత

ఇల్లందకుంట, ఏప్రిల్ 12: మండలంలోని మల్యాల, వాగోడ్డు రామన్నపల్లె గ్రామ శివారులో అక్రమంగా మద్యం తరలిస్తుండగా శుక్రవారం పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై రాజకుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మల్యాల గ్రామానికి చెందిన రమేష్ 9,700 రూపాయల విలువ గల లిక్కర్‌ను జమ్మికుంట నుంచి అక్రమంగా తరలి స్తుండగా పట్టుకున్నారు. నడిగూడ మండలానికి చెందిన మనోజ్‌కుమార్ 5,500 రూపాయల విలువ గల మద్యాన్ని తరలిస్తుండగా వాగోడ్డు రామన్నపల్లె గ్రామ శివారులో పట్టుకొని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు.

బావిలో పడి డిగ్రీ విద్యార్థి మృతి

వేములవాడ రూరల్, ఏప్రిల్ 12 : సిద్దిపేట వద్ద బావిలో పడి ఓ డిగ్రీ విద్యార్థి మృతి చెందగా వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి గ్రామంలో విషాదం నెలకొంది. గ్రామస్థుల వివరాల ప్రకారం.. మర్రిపల్లికి చెందిన రాచర్ల మల్లేశం-లక్ష్మీ దంపతుల కుమారుడు కౌశిక్ (23) గురువారం రాత్రి బైక్‌పై హైదరాబాద్‌కు బయల్దేరాడు. సిద్దిపేట జిల్లా ఇమాంబాద్ వద్ద ప్రమాద వశాత్తు బావిలో పడి మృతి చెందాడు.


కౌశిక్(ఫైల్)

ఆటో, ద్విచక్రవాహనం ఢీకొని రైతు మృతి

మల్లాపూర్, ఏప్రిల్, 12: మండలంలోని రాఘవపేట గ్రామంలో సిలిండర్ బుడ్డిలను సరఫరా చేసే ఆటో, ద్విచక్ర వాహనం ఢీకొన్న సంఘటనలో రైతు మృతి చెందాడు. పోలీసులు, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం. .గ్రామానికి చెందిన మాధం గంగాధర్(32) అను రైతు గ్రామంలో పనులు ముగించుకొని ఇంటికి వెళుతున్నాడు. ఈ క్రమంలో మెట్‌పల్లికి చెందిన హెచ్‌పీ గ్యాస్ సిలిండర్ బుడ్డిలను సరఫరా చేసే ఆటో ఢీకొట్టడంతో గంగాధర్‌కు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. గాయాలపాలైన గంగా ధర్‌ను చికిత్స కోసం నిజామాబాద్ ఆసుపత్రికి స్థానికుల సహాయంతో తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృ తుడు మాధం గంగాధర్‌కు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. గంగాధర్ కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.


గంగాధర్(ఫైల్)

పేకాట శిబిరంపై దాడులు

వీణవంక, ఏప్రిల్ 12: వీణవంక మండలం కనపర్తి గ్రామ శివారులోని పేకాట శిబిరంపై పోలీస్‌లు శుక్రవారం దాడులు చేశారు. మేకల నారాయణరెడ్డి వ్యవసాయ భూమిలో కొంత మంది పేకాట ఆడుతున్నారని పక్కా సమాచారం అందుకున్న ఎస్సై తిరుపతి తన సిబ్బందితో కలిసి దాడులు చేశారు. ఆక్కడ పేకాట ఆడుతున్న 11 మందిని అదుపులోకి తీసుకొని, వారి వద్ద ఉన్న రూ.49 వేల 760నగదు స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై చెప్పారు. చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

రాజన్న క్షేత్రంలో భక్తుల రద్దీ


క్యూలైన్లో బారులుదీరిన భక్తులు

వేములవాడ, ఏప్రిల్ 12: వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవ స్థానం శుక్రవారం భక్తులతో రద్దీగా మారింది. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు తమ ఇష్ట దైవమైన రాజరాజేశ్వర స్వామిని దర్శించుకొని మొక్కులు తీర్చుకొని తరించారు. తొలుత ఆలయ కల్యాణ కట్టలో తలనీలాలు సమర్పించి, ధర్మగుండంలో పవిత్ర స్నానాలు ఆ చరించారు. అనంతరం సర్వదర్శనం, ప్రత్యేక దర్శనం క్యూ లైన్ల మీదుగా ఆలయంలోకి ప్రవేశించి రాజరాజేశ్వర స్వామిని దర్శించుకు న్నారు. కళాభవన్‌లో స్వామివారి నిత్య కల్యాణం, సత్యనారా యణ వ్రతం, బాలాత్రిపురా సుందరి దేవి ఆలయంలో కుంకు మ పూజ వంటి ఆర్జిత సేవల్లో పాల్గొన్నారు. స్వామి వారికి ప్రీతిపాత్రమైన కోడెమొక్కును పెద్ద సంఖ్యలో భక్తులు చెల్లించు కున్నారు. అనుబంధాలయమైన బద్దిపోచమ్మ దేవాలయం సైతం భక్తులతో కిక్కిరి సిపోయింది. వందలాదిమంది భక్తులు బద్దిపోచమ్మ అమ్మవారిని దర్శించుకొని బోనం మొక్కు చెల్లించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు.


స్వామివారిని దర్శించుకున్న భక్తులు

అనారోగ్యంతో మహిళ ఆత్మహత్య

సుల్తానాబాద్, ఏప్రిల్ 12: అనారోగ్యంతో బాధపడుతున్న ఓ మహిళ జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నది. ఈ సంఘటన సుల్తానాబాద్ మండలం చిన్నకలువల గ్రామంలో శుక్రవారం జరిగింది. ఎస్‌ఐ శ్రావణ్ కుమార్, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన ఏరుకొండ ప్రమీల(45)కు రెండు నెలల క్రితం కాన్సర్ సోకగా కరీంనగర్‌లో చికిత్స పొందుతోంది. అయితే కాన్సర్ సోకిన తాను ఏనాటికైనా చనిపోక తప్పదని, కుటుంబ సభ్యులకు భారం కాకూడదని భావించి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుంది. కుటుంబ సభ్యులు గమనించి ఆమెను పెద్దపల్లి ఆస్పత్రికి తరలించారు. అయితే అప్పటికే ఆమె మృతిచెందింది. మృతురాలికి భర్త మొగిలి, కుమారుడు, కూతురు ఉన్నారు. భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.


ప్రమీల(ఫైల్)

చెక్‌డ్యాంకు మరమ్మతులు కరువు

కోనరావుపేట, ఏప్రిల్ 12: కోనరావుపేట మండలం మరిమడ్ల అటవీ ప్రాంతంలో జలవనురుల కోసం ఏర్పాటు చేసిన చెక్‌డ్యాం, జాలావాగు కుంట కట్ట రెండేళ్ల క్రితం వర్షాలకు కొట్టుకుపోయాయి. మరమ్మతు చేపట్టకపోవడంతో జలవనరులు వృథాగా పోతున్నాయి. భూగర్భ జలాల పెంపు, సాగునీటి సౌకర్యార్థంతోపాటు వన్య ప్రాణుల దాహార్తి తీర్చేందుకు నిర్మాణాలను చేపట్టారు. అటవీ ప్రాంతంలోని గరక ఒర్రెలో చేపట్టిన చెక్ డ్యాం, జాలవాగు నీరు ఆపడానికి ఏర్పాటు చేసిన కుంట కట్ట రెండు సంవత్సరాల క్రితం


కొట్టుకు పోయిన మరిమడ్ల జాలవాగు కుంటకట్ట


కొట్టుకపోయిన చెక్ డ్యాం

భారీ వర్షాలకు కొట్టుకుపోయాయి. అప్పటి నుంచి మరమ్మతు చేపట్టకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటడమే కాకుండా వన్యప్రాణుల దాహార్తి తీర్చు కోవడానికి ఇబ్బందిగా మారింది. వేసవిలో అటవీ ప్రాంతంలో నీరు లేకపోవడంతో వన్యప్రాణులు జనవాసంలోకి వచ్చి కుక్కల దాడిలో మృతి చెందుతున్నాయి. నీటి వనరులను కాపాడడానికి నిధులు మంజూరు చేసి అటవీ ప్రాంతంలో కొట్టుకుపోయిన చెక్ డ్యామ్‌కు, కొట్టుకపోయిన జాల వాగు కుంట కట్టకు మరమ్మతులు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

మళ్లీ తెరపైకి 'నిజాం షుగర్స్'

- పార్లమెంట్ ఎన్నికల్లో ప్రచార అస్త్రంగా మారిన ఎన్‌డీఎస్‌ఎల్
- గెలుపోటములపై ప్రభావం చూపే స్థాయిలో చెరుకు రైతులు
- కలగా మిగులుతున్న చక్కర కర్మాగారం పునరుద్ధరణ

జగిత్యాల, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో ని జాం షుగర్స్ వ్యవహారం మళ్లీ తెరపైకి వచ్చింది. ప్రతినిత్యం ఒకరిపై ఒకరు ఆరోపణలు... ప్రత్యారోపణలు చేసుకునే ప్రధాన రాజకీయ పక్షాల్లో సైతం నిజాం దక్కన్ షుగర్స్ లిమిటెడ్ (ఎన్‌డీఎస్‌ఎల్) వ్యవహారంలో ఒక్కటిగా ఉంటున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నిజాం దక్కన్ షుగర్స్ లిమిటెడ్, పసుపు బోర్డు వ్యవహారం రాజకీయ పార్టీలకు ప్రధాన అస్త్రంగా మారిన విధంగానే ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో సైతం ఎన్‌డీఎస్‌ఎల్ చర్చల్లోకి వస్తోంది. భిన్నత్వంలో ఏకత్వాన్ని ప్రదర్శిస్తూ రాజకీయ పక్షాలు ఎన్‌డీఎస్‌ఎల్ అంశంలో ఆచితూచి అడుగులు వేస్తున్నాయి. ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల్లో చెరుకు రైతులను ఆకర్షించడానికి కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్‌లు ఎత్తులు పై ఎత్తులు వేస్తున్నాయి. ఆ యా పార్టీలకు చెందిన హేమా హేమీల నోట ఇటీవల ఎన్‌డీఎస్‌ఎల్ మాటలు వచ్చాయి. పసుపు బోర్డు ఏర్పాటు వ్యవహారం, నిజాం దక్కన్ షుగర్స్ లిమిటెడ్ లో నెలకొన్న సంక్షోభం ప్రస్తుత ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో ప్రధానంగా ప్రభావం చూపనుంది. దీంతో చెరుకు రైతుల చుట్టూ రాజకీయం చోటుచేసు కుంటోంది. చెరుకు రైతులను ప్రసన్నం చేసుకోవడానికి అటు ప్రతి పక్ష పార్టీలు, ఇటు అధికార పక్ష పార్టీ వ్యూహ రచనలు చేస్తున్నాయి. ప్రస్తుత ఎన్నికల్లో ఎన్‌డీఎస్‌ఎల్ అంశాన్ని ప్రచార అస్త్రం గా రాజకీయ పక్షాలు వినియోగించుకోవడానికి ప్రయత్నిస్తున్నాయి.

1937లో నిర్మాణం..

నిజామాబాద్ జిల్లా బోధన్ శివారులోని శక్కర్‌నగర్‌లో 1937లో అప్పటి నిజాం నవాబ్ నిజాం షుగర్స్ కర్మాగారాన్ని నిర్మించారు. 1979-80లో కరీంనగర్ జిల్లా మెట్‌పల్లి, మెదక్ జిల్లా ముంబోజుపల్లి, జహీరాబాద్‌లలో నిజాం షుగర్స్ కర్మాగారాలను నిర్మించారు. 2002 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం కర్మాగారాలను నష్టాల కారణంగా ఉమ్మడి యాజమాన్యం కిందకు తెచ్చింది. 2002 అక్టోబర్ 31వ తేదిన ఆంధ్రాప్రాంతానికి చెందిన డేల్టా కంపెనీకి ఉమ్మడి యాజమాన్యం కింద అప్పగించింది. అప్పటి నుంచి నిజాం దక్కన్ షుగర్స్ లిమిటెడ్‌గా రూపాంతరం చెందింది. 2015 డిసెంబర్ 22 లేఆఫ్ ప్రకటించిన ప్రైవేటు యాజమాన్యం కర్మాగారాలకు సంకెళ్లు వేయ డంతో ఇప్పటి వరకు తెరుచుకోలేదు. ప్రస్తుత ఎన్నికల్లో రాజకీయ పక్షాలు చెరుకు రైతుల ప్రయోజనాల ప్రాధాన్యతే ఎజెండాగా ముందుకు వెళ్తుండ డంతో రైతు చుట్టూ రాజకీయం నడుస్తున్నట్లయిందన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

హేమా హేమీల నోట..

జగిత్యాలలో గత నెల 18వ తేదీన ఎన్నికల ప్రచార విజయ సంకల్ప సభను నిర్వ హించిన ప్రధాని నరేంద్ర మోదీ నిజాం దక్కన్ షుగర్ కర్మాగారాన్ని ఇప్పటివరకు బీఆ ర్ఎస్, కాంగ్రెస్‌లు తెరిపించలేకపోయాయని విమర్శించారు. నిజామాబాద్ ఎంపీ, బీజేపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పలు సందర్భాల్లో ఎన్‌డీఎస్‌ఎల్ పునరుద్ధరణ బీజేపీతోనే సాధ్యమవుతుందని అంటున్నారు. ఎమ్మెల్సీ, కాంగ్రెస్ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి మరో అడుగు ముందుకు వేసి ఎన్‌డీఎస్‌ఎల్ కర్మాగారాలను వచ్చే యేడాది పునరుద్ధరిస్తామని హామీనిస్తున్నారు. రాష్ట్రంలో ఇటీవల కాంగ్రెస్ ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన తదుపరి ఎన్‌డీఎస్‌ఎల్ పునరుద్ధరణకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి అధ్యయనం చేయించామని వివరిస్తున్నారు. బీఆర్ఎస్ సైతం ఎన్‌డీఎస్ ఎల్‌పై ఆచితూచి వ్యవహరిస్తోంది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా జగిత్యాల జిల్లాలో కాంగ్రెస్ విజయభేరి బస్సు యాత్రలో భాగంగా నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ చెరుకు రైతులను ఆదుకుంటామని, అధికారంలోకి వచ్చిన వెంటనే జగిత్యాల జిల్లా ముత్యంపేట, నిజామాబాద్ జిల్లా బోధన్, మెదక్ జిల్లా ముంబోజుపల్లి నిజాందక్కన్ షుగర్స్ లిమిటెడ్ కర్మాగారాలను తెరిపిస్తామని రైతులకు హామీనిచ్చారు. అన్నదాతలను ఆకర్షించడానికి బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్‌లు వ్యూహాన్ని రచిస్తున్నాయి.


జగిత్యాల జిల్లా ముత్యంపేట చక్కర కర్మాగారం

ముగిసిన రెండో విడత జేఈఈ మెయిన్స్


పరీక్ష రాసి బయటకు వస్తున్న విద్యార్థులు

తిమ్మాపూర్, ఏప్రిల్ 12: మండల కేంద్రంలోని ఐయాన్ డిజిటల్ జోన్ పరీక్ష కేంద్రంలో ఈ నెల 4న ప్రారంభమైన రెండో విడత జేఈఈ(జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్) మెయిన్స్ పరీక్షలు శుక్రవారం ముగిశాయి. చివరి రోజు 124 మంది గైర్హాజరు అయ్యారని ఎన్‌టీఏ సిటీ కోఆర్డినేటర్ డాక్టర్ లలిత కుమారి తెలిపారు. జేఈఈ పరీక్షలు ఈ నెల 4న ప్రారంభమయ్యాయి. చివరి రోజు జిల్లా వ్యాప్తంగా ఉదయం 9 గంటల నుంచి 12గంటల వరకు పరీక్ష కొనసాగింది. ఈ సెషన్‌లో 311 మందికి గానూ 187 మంది విద్యార్థులు మాత్రమే పరీక్షకు హాజరయ్యారు. ఫైల్‌నంబరు: 01ఈడీకే12

హంస వాహనంపై స్వామివారల విహారం


హంస వాహనంపై విహరిస్తున్న శ్రీ స్వామి వారు

వేములవాడ, ఏప్రిల్ 12: శ్రీరామ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పార్వతీరాజరాజేశ్వర స్వామి, లక్ష్మీఅనంత పద్మనాభ స్వామివారలు శుక్రవారం హంస వాహనంపై విహరించారు. వేములవాడ రాజరాజేశ్వర స్వామివారి దేవస్థానంలో నిర్వహిస్తున్న శ్రీరామ నవరాత్రి ఉత్సవాల నాలుగో రోజు ఉదయం ఆలయ స్థానాచార్యులు అప్పాల భీమాశంకర్ నేతృత్వంలో అర్చకులు, వేద పండితులు రాజరాజేశ్వరస్వామికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, సీతారామచంద్ర స్వామికి ఉపనిషత్ ద్వారాభిషేకము, సాయంత్రం ప్రత్యేక పూజలు చేశారు. పరివార, అనుబంధ దేవతలకు అభిషేకములు నిర్వహించారు. రాత్రి అందంగా అలంకరించిన హంస వాహనంపై పట్టణ వీధుల మీదుగా స్వామివారలను ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు భక్తులు పాల్గొన్నారు.

లారీ ఢీకొని యువకుడి మృతి

పెద్దపల్లి రూరల్, ఏప్రిల్ 12: మండలంలోని రాఘవపూర్ గ్రామం వద్ద లారీ ఢీకొని యువకుడు మృతిచెందాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. 8 ఇంక్లైన్ కాలనీకి చెందిన బొజ్జ ప్రశాంత్ (25) అనే యువకుడు హైదరాబాద్‌లో కూలీ పని చేసుకుంటాడు. శుక్రవారం తన ఇంటి నుంచి ద్విచక్ర వాహనంపై హైదరాబాద్‌కు వెళ్తుండగా రాఘవపూర్ వద్ద వాహనాన్ని ఓవర్‌టేక్ చేసే ప్రయత్నంలో ఎదురుగా వచ్చిన లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి తండ్రి పోచం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బసంత్‌నగర్ ఎస్సై స్వామి తెలిపారు.

లింగంపేటలో కరెంట్ మోటర్ల చోరీలు

- ఆందోళనలో రైతులు

జగిత్యాల టౌన్, ఏప్రిల్ 12: జగిత్యాల పట్టణంలోని 10వ వార్డులో ఉన్న లింగంపేటలో వరుస చోరీలు జరుగుతున్నాయి. గత కొన్ని రోజులుగా గుర్తు తెలియని దొంగలు విద్యుత్ కరెంటు మోటార్లను టార్గెట్‌గా చేసుకుని అపహరించుకవెలుతున్నారు. ఇప్పటికే లింగంపేటకు చెందిన ఎడ్మల సహదేవ్, సిరికొండ ధర్మయ్య, సరగల్ల ప్రశాంత్‌లకు చెందిన వ్యవసాయ మోటార్లను దొంగలు అపహరించుకవెళ్లారు. తాజాగా దొంగ ధర్మరాజుకు చెందిన వ్యవసాయ మోటారును అపహరించుకవెళడంతో సాగు రైతులు ఆందోళనకు గురవుతున్నారు. పంట చేతికోచ్చే సమయంలో వరుసగా విద్యుత్ మోటార్ల చోరికి గురికావడం పట్ల రైతులకు ఆర్థిక ఇబ్బందులు తప్పడంలేదని వాపోతున్నారు. అంతే కాకుండా ఎలుకబావి వాడలో నూతనంగా నిర్మించిన ఓ గృహం వద్ద బోరు మోటారును అపహరించుకువెళ్లారు. దీంతో రైతులతో పాటు ప్రజలు ఆందోళనకు గురువుతున్నారు. పోలీసులు నైట్ బీట్లను మరింత పెంచి దొంగతనాలు జరుగకుండా అరికట్టాలని కోరుతున్నారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

- జగిత్యాల డీఎస్పీ రఘుచందర్


ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న సాయుధ బలగాలు

ధర్మపురి, ఏప్రిల్ 12: ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని జగిత్యాల డీఎస్పీ రఘుచందర్ కోరారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో ఆయన ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం సీఐఎస్ఎఫ్ కేంద్ర పోలీస్ బలగాలతో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. స్థానిక పటేల్ చౌరస్తా, గాంధీచౌక్, నందిచౌక్, కమలాపూర్ చౌరస్తా మీదుగా ఎస్‌హెచ్ గార్డెన్స్ వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ప్రజాస్వామ్య పద్ధతిలో జరిగే ప్రత్యక్ష ఎన్నికల్లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఆయన అన్నారు. మే నెలలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటింగ్ శాతం అధికంగా పెంచడం కోసం ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన తెలిపారు. ఎలాంటి గొడవలు, అల్లర్లకు పాల్పడకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సహకరించాలని ఆయన అన్నారు. సీఐఎస్ఎఫ్ అసిస్టెంట్ కమాండర్ యోగేందర్ సింగ్ మాట్లాడుతూ ఓటింగ్ సమయంలో అల్లర్లకు పాల్పడరాదని అన్నారు. అల్లర్లు, గొడవలు, ఘర్షణలకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకారం అందించాలని అన్నారు. అంతకు ముందు ఫ్లాగ్‌మార్చ్ సందర్భంగా పలువురు మహిళలు, యువకులు, విద్యార్థులు పూలు చల్లి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏఆర్ అడిషనల్ ఎస్పీ భీంరావు, డీఎస్పీ రవీంద్రకుమార్, ధర్మపురి సీఐ రాంనర్సింహరెడ్డి, ఎస్‌ఐలు ఉదయ్‌కుమార్, శ్రీధర్‌రెడ్డి, సతీష్, ఉమాసాగర్, ఆర్ఐ వేణు, ఆర్ఎస్ఐలు మారుతి, సుమన్, సీఐఎస్ఎఫ్, సివిల్ సిబ్బంది పాల్గొన్నారు.


ఫ్లాగ్‌మార్చ్ ప్రారంభిస్తున్న డీఎస్పీ రఘుచందర్

బీజేపీలోకి పోతారం మాజీ సర్పంచ్



పార్టీ కండువా కప్పి బీజేపీలోకి ఆహ్వానిస్తున్న ఎంపీ

కథలాపూర్, ఏప్రిల్ 12 : మండలంలోని పోతారం తాజా మాజీ సర్పంచ్ ధర్మపురి జలంధర్ సహా 50 మంది శుక్రవారం బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ సమక్షంలో బీజేపీలో చేరగా పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. దేశంలో ప్రధాని నరేంద్రమోదీ చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై బీజేపీలో చేరుతున్నామని ప్రకటించారు. మాజీ సర్పంచ్ జలంధర్, ఆలయ కమిటీ చైర్మన్ యాటకార్ల అశోక్ కొంత కాలంగా బీఆర్‌ఎస్‌లో కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా జగిత్యాల, సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణరావు, ప్రతాపరామకృష్ణ, కిసాన్ మోర్చా అధ్యక్షుడు కొడిపల్లి గోపాల్‌రెడ్డి, కంటె సత్యనారాయణ, రాచమడుగు వెంకటేశ్వర్‌రావు, మల్యాల మారుతి, గంద్ర అజయ్‌రావు, పిడుగు ఆనందరెడ్డి, వినోద్‌రెడ్డి, జలంధర్‌రెడ్డి ఉన్నారు.

విప్ చొరవతో బోర్ ఏర్పాటు

తాగు నీటి సమస్యకు పరిష్కారం



లింగాపూర్‌లో మోటారు ప్రారంభిస్తున్న గ్రామస్థులు

పెగడపల్లి, ఏప్రిల్ 12 : మండలంలోని లింగాపూర్‌లో ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చొరవతో తాగు నీటి సమస్యకు పరిష్కారం లభించింది. గ్రామంలోని ఎస్సీ కాలనీలో తాగు నీటి ఎద్దడి ఉందని వెంటనే సమస్య పరిష్కరించాలని ఎంపీటీసీ పూసాల శోభాతిరుపతి విప్ లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు బోర్ వేయించి శుక్రవారం మోటారు బిగింపజేయడంతో ఆ కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

వంద రోజుల్లో చేసిన అభివృద్ధి చెప్పడానికి సిద్ధం



ధర్మపురి పట్టణంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

ధర్మపురి, ఏప్రిల్ 12: కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజుల్లో చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పడానికి సిద్ధంగా ఉన్నామని ధర్మపురి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల నాగలక్ష్మి అన్నారు. ధర్మపురి పట్టణంలోని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ నివాసంలో శుక్రవారం కాంగ్రెస్ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. జనాలు కొప్పుల ఈశ్వర్‌ను మరచిపోయారు కాబట్టి లక్ష్మణ్‌కుమార్‌ను ఎన్నికల్లో గెలిపించారని ఆమె పేర్కొన్నారు. రైతులపై ఎన్నడు లేని ప్రేమ ఇప్పుడే ఎందుకు చూపిస్తున్నారో కొప్పుల సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతు బీమా, రైతు బంధు ఎక్కడ ఆపలేదని, ప్రతి నెల 25న లబ్దిదారులకు పెన్షన్లు తమ అకౌంట్లో జమ అవుతున్నాయని ఆమె తెలిపారు. కొప్పుల ఈశ్వర్ ఎమ్మెల్యేగా, ప్రభుత్వ విప్‌గా, మంత్రిగా ఉండి ధర్మపురి పట్టణంలో తాగు నీటి సమస్యను తీర్చలేక పోయారన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా గడ్డం వంశీని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను ఆమె కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు సంగనభట్ల సంతోషి, జక్కు పద్మ, అరుణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధాకర్, జక్కు రవీందర్, మండల ఉపాధ్యక్షులు రాజేష్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు లక్ష్మణ్, రాజేష్, సుముఖ్ పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి స్పందన



కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

కోరుట్ల, ఏప్రిల్ 12 : పట్టణంలోని మార్కండేయ మందిరంలో శుక్రవారం లయన్స్ క్లబ్, కోటి నవదుర్గ మహిళ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరానికి స్పందన లభించింది. రేకుర్తి కంటి ఆసుపత్రి చైర్మన్ కొండా వేణుమూర్తి, వైస్ చైర్మన్ చిదుర సురేష్ పర్యవేక్షణలో వైద్యులు ఉచిత వైద్య పరీక్షలను నిర్వహించారు. 120 మందికి వైద్య పరీక్షలను నిర్వహించిన వైద్యులు 80 మందికి కంటి శస్త్ర చికిత్స అవసరం తెలుపగా వారికి ప్రత్యేక వాహన ద్వార రేకుర్తిలోని ఆసుపత్రికి తరలించారు. మిగితా వారికి వైద్య పరీక్షలను నిర్వహించిన వైద్యులు మందులు కంటి అద్దాలను అందజేశారు. లయన్స్ క్లబ్, కోటి నవదుర్గ లయన్స్ క్లబ్ మహిళ సభ్యులు వనపర్తి చంద్రమోహన్ - రమ్య, కొండబత్తిని అనంత కృష్ణప్రసాద్-రాధిక, సభ్యులు గంద్ర దిలీప్‌రావు, ఉషాకిరణ్, సురేష్ బాబు, భూమరెడ్డి, నారాయణగౌడ్, గుంటక మహేష్, రాంనారాయణ, విద్యాసాగర్, వైద్యులు ప్రభాకర్ పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

ఇల్లంతకుంట, ఏప్రిల్ 12: మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాల కరపత్రాన్ని శుక్రవారం నాయకులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో ఉదయం, వల్లంపట్ల గ్రామంలో సాయంత్రం ఉత్సవాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. సమావేశంలో అంబేద్కర్ మండల అధ్యక్షుడు తడకపెల్లి భూమయ్య, యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి సావనపల్లి రాకేష్, సీనియర్ నాయకులు గన్నేరం నర్సయ్య, పసుల వెంకటి, మచ్చ రాజేశం, సావనపల్లి శంకర్, మల్లమారి బాబు, దమ్మని మధు, బట్టు బాబు, మచ్చ కుమార్ పాల్గొన్నారు.

దళారీల బారినపడి నష్టపోతున్న రైతులు

ఇల్లంతకుంట, ఏప్రిల్ 12: రైతులు దళారీల బారినపడి నష్టపోతున్నారని బీజేపీ సీనియర్ నాయకుడు మ్యాకల మల్లేశం అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినా తూకం వేయడం లేదన్నారు. ఈ సారి కొత్తగా ఐరీష్ విధానం అమలు చేస్తుండడంతో కొంత మంది రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు. కొనుగోలు కేంద్రంలో ఇబ్బందులు పడడం ఎందుకని రైతులు దళారులకు ధాన్యాన్ని అమ్మి నష్టపోతున్నారన్నారు. అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

వ్యవసాయ రంగానికి చట్టబద్ధత కల్పించాలి

రైతు ఆదాయం రెట్టింపు చేస్తానని..
పెట్రోల్, డీజిల్ ధరలను మోదీ పెంచారు
ఎమ్మెల్సీ, నిజామాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డి

కోరుట్ల, ఏప్రిల్ 12: రాజకీయాలకు అతీతంగా వ్యవసాయ రంగానికి చట్టబద్ధత కావాలని, పదేళ్ల పాలనలో మద్దతు ధరకు చట్ట బద్ధత తేవడంలో మోదీ సర్కార్ విఫలం అయిందని.. రైతు ఆదాయం రెట్టింపు చేస్తామని ప్రకటించి పెట్రోల్ డిజిల్ ధరలు రెట్టింపు చేసిన ఘన బీజేపీ ప్రభుత్వానికే దక్కుతుందని నిజామాబాదు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలో జీఎన్ గార్డెన్‌లో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు అధ్యక్షతన జరిగిన యాజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశానికి జీవన్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కోరుట్ల మెట్‌పల్లి పట్టణాలకు చెందిన పలువురు న్యాయవాదులు, వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యకర్తలను ఉద్దేశించి జీవన్‌రెడ్డి మాట్లాడారు. రసాయన ఎరువులకు కేంద్రం రాయితీ కూడా కల్పించలేదని ఆరోపించారు. గతంలో 970 ఉన్న ధరను విపరీతంగా పెంచిన ఘనత బీజేపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కనీసం రైతులకు రుణమాఫీ చేయడంలో కేంద్రం విఫలం అయిందన్నారు. కాంగ్రెస్ పార్టీ నిబద్ధత గల పార్టీ అని, గతంలో రూ. లక్ష వరకు రుణమాఫీ చేసి రైతులను ఆదుకుందన్నారు. ముతపడ్డ షుగర్ ఫ్యాక్టరీ ప్రారంభానికి ప్రస్తుత ఎంపీ అర్వింద్ చర్యలు చేపట్టకపోవడం శోచనీయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ 2025లో చెరుకు క్రస్సింగ్ మెదలు పెట్టడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. పసుపుబోర్డు ఏర్పాటులో ఎంపీ అర్వింద్‌కు చిత్తశుద్ధి లేదన్నారు.

నిజామాబాద్ ఎంపీగా తనను భారీ మెజార్టీతో గెలిపించడానికి కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు జీవన్‌రెడ్డి అని ఆయనను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఉన్న జీవన్‌రెడ్డి రైతు ప్రయోజనాలతో పాటు అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తాడన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు, కిసాన్ రైతు సంఘ రాష్ట్ర నాయకుడు అన్వేష్ రెడ్డి, మైనార్టీ రాష్ట్ర నాయకుడు తాహెరోద్దిన్, జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతి, కోరుట్ల మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం వేణుగోపాల్, నాయకులు కొమిరెడ్డి విజయ్ ఆజాద్, కొమిరెడ్డి కరం, సుజిత్ రావు, జలపత్ రెడ్డి, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

● రానున్న పార్లమెంట్ ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను గెలిపించాలని కోరుతూ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి శుక్రవారం కోరుట్ల బార్ అసోసియేషన్ సభ్యులను కోరారు. పట్టణంలోని కోర్టు భవనంలోని బార్ అసోసియేషన్ సభ్యులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయగా జీవన్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడారు. కేంద్రంలో ఇండియా ప్రభుత్వం ఏర్పడడం ఖాయమన్నారు. కేంద్రంలో ప్రభుత్వం ఏర్పడిన తరువాత న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరు మృతి

- మరో ముగ్గురికి తీవ్రగాయాలు

మెట్‌పల్లి రూరల్, ఏప్రిల్, 12 : మండలంలోని మారుతినగర్ శివారులోని పెద్దగుండు వద్ద రెండు ద్విచక్రవాహనాలు శుక్రవారం రాత్రి ఢీకొని ఇద్దరు మృతి చెందగా మరో ముగ్గురు తీవ్ర గాయాల పాలయ్యారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..మెట్‌పల్లి పట్టణానికి చెందిన మీర్జా ఖాజాపాషా తన ఇద్దరు కూతుర్లు అయోషా, అలీషాలతో కలిసి తన దిచక్రవాహనంపై కోరుట్లకు వెళ్లి తిరగి శుక్రవారం రాత్రి మెట్‌పల్లి పట్టణానికి బయలు దేరారు. అదే సమయంలో కోరుట్ల పట్టణానికి చెందిన తొగిటి వెంకటేష్, ఇల్లెందుల శ్రీనివాస్‌లు మెట్‌పల్లి పట్టణానికి వచ్చి తిరిగి కోరుట్లకు వారి ద్విచక్రవాహనంపై బయలు దేరారు. ఈ క్రమంలో రెండు ద్విచక్రవాహనాలు మారుతినగర్ శివారులోని పెద్ద గుండు వద్ద ఢీకొన్నాయి. దీంతో అక్కడిక్కడే మెట్‌పల్లి పట్టణానికి చెందిన మీర్జా ఖాజాపాషా(38), కోరుట్ల పట్టణానికి చెందిన తొగిటి వెంకటేష్(28) అను ఇద్దరు మృతి చెందారు. మరో ముగ్గురు అయోషా, అలీషా, శ్రీనివాస్‌లకు తీవ్ర గాయాల పాలయ్యారు. అటువైపు వెళుతున్న ప్రయాణికులు గమనించి పోలీసులు, అంబులెన్స్‌కు సమాచారం అందించారు. సంఘటన స్థలంకు ఎస్సై చిరంజీవి పరిశీలించి మృతులను కోరుట్ల ఆసుపత్రికి, గాయాలపాలైన వారిని చికిత్స కోసం మెట్‌పల్లి ఆసపత్రికి తరలించారు.





మీర్జా ఖాజాపాషా.. వెంకటేష్ (ఫైల్ ఫొటోలు)

అభివృద్ధి పనుల పరిశీలన

చందుర్తి, ఏప్రిల్ 12 : చందుర్తి మండల కేంద్రంలో ఎంపీ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ శుక్రవారం పరిశీలించారు. వేములవాడ నుంచి కథలాపూర్ వెళ్తుండగా చందుర్తి మండల కేంద్రంలో సీసీ రోడ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. పనులు నాణ్యతో చేపట్టాలని నాయకులకు సూచించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్, నాయకులు బొశెట్టి భాస్కర్, తిరుపతి ఉన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

వీర్నపల్లి, ఏప్రిల్ 12: రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఐకేపీ ఏపీఎం నర్సయ్య కోరారు. వీర్నపల్లి మండల కేంద్రంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం రైతులతో కలిసి ప్రారంభించారు. దళారులకు ధాన్యాన్ని అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం కల్పించిన మద్దతు ధరకు ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు. కార్యక్రమంలో ఐకేపీ సీసీ శ్యామల, మహిళా సంఘం అధ్యక్షురాలు నర్సవ్వ పాల్గొన్నారు.

'అభివృద్ధి పనులపై చర్చకు రావాలి'



మాట్లాడుతున్న జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు వనిత

సిరిసిల్ల టౌన్, ఏప్రిల్ 12 : కరీంనగర్ ఎంపీగా గతంలో పొన్నం ప్రభాకర్, ప్రస్తుత ఎంపీ బండి సంజయ్‌కుమార్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులపై కార్మిక క్షేత్రమైన సిరిసిల్ల పట్టణంలోని గాంధీచౌక్ వద్ద రాణిరుద్రమ చర్చకు రావాలని జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు కాముని వనిత సవాల్ విసిరారు. శుక్రవారం సిరిసిల్ల పట్టణం ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎంపీగా గెలిచిన నాటి నుంచి బండి సంజయ్‌కుమార్ సిరిసిల్లకు ఎన్నిసార్లు వచ్చారో వేళ్ల మీద లెక్కించ వచ్చన్నా రు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలపై శ్వేత పత్రం విడదల చేయాలని రాణి రుద్రమ మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణం, 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్, రూ.500కి గ్యాస్ సిలిండర్, ఐదెకరాలలోపు రైతులకు రైతు బంధు అందిస్తోంది రాణి రుద్రమకు కనబడడం లేదా? అని ప్రశ్నించారు. నాడు కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని బీఆర్‌ఎస్ ఏకమై సిరిసిల్లకు రావాల్సిన టెక్స్‌టైల్ ఇండస్ట్రీస్‌ను వరంగల్‌కు తీసుకెళ్లాయని ఆరోపించారు. ఎంపీగా నాడు పొన్నం ప్రభాకర్ సిరిసిల్లకు కేంద్రీయ విద్యాలయం, బీడీ కార్మికుల కోసం వేములవాడ నాంపెల్లిలో ఆసుపత్రి, ఉమ్మడి జిల్లా ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లడానికి ఇబ్బంది పడుతున్నారని కరీంనగర్‌లో పాస్‌పోర్టు కార్యాలయం తీసుకొచ్చినట్లు చెప్పారు. ఎంపీగా సంజయ్‌కుమార్ చేసిన పనులపై రాణిరుద్రమ పుస్తకం విడదల చేస్తే పొన్నం ప్రభాకర్ ఎంపీగా చేసిన అభివృద్ధి పనులపై తాము పుస్తకం విడదల చేస్తామన్నారు. సిరిసిల్ల గాంధీచౌక్ వద్ద పొన్నం ప్రభాకర్, బండి సంజయ్‌కుమార్ చేసిన అభివృద్ధి పనులపై చర్చకు మేం సిద్ధమన్నారు. సమావేశంలో సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు వెల్ముల స్వరూప, మాజీ కౌన్సిలర్ మడుపు శ్రీదేవి పాల్గొన్నారు.

సీనియర్ కార్యకర్తలపై చిన్నచూపు తగదు



సమావేశంలో మాట్లాడుతున్న మండల బీజేపీ నాయకులు

బీర్‌పూర్, ఏప్రిల్ 12: ఇటీవల ఇతర పార్టీల నుంచి బీజేపీలో చేరిన వారికి ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చి సీనియర్ కార్యకర్తలను చిన్నచూపు చూడటం తగదని ఇది సరైన పద్ధతి కాదని మండల బీజేపీ సీనియర్ నాయకులు అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం పార్టీ మాజీ మండల అధ్యక్షుడు బోరే నగేష్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మండలంలో పార్టీకి ఎలాంటి గుర్తింపు లేనప్పుడు పార్టీని పట్టుకొని ఎన్ని అవమానాలెదురైనా ముందుకు వెళ్లి పార్టీకి ఒక గుర్తింపు తెచ్చామన్నారు. ఇప్పుడు పార్టీ అధిష్ఠానం సీనియర్ కార్యకర్తలమైన తమను గుర్తించక పోవడం బాధాకరమన్నారు. ఇటీవల బీజేపీలో చేరిన వారు కేవలం పదవుల కోసమే కండువాలను కప్పుకున్నారని అన్నారు. రేపు కష్టమొచ్చినా, నష్టమొచ్చినా పార్టీని పట్టుకుని ఉండేది తామే కానీ వాళ్లు కాదన్నారు. ఇప్పటికైనా జిల్లా నాయకులు, రాష్ట్ర నాయకులు మండలంలో జరుగుతున్న నియంత పాలనను గుర్తించి కష్టపడి పార్టీకోసం పని చేసే వారికే బాధ్యతలు అప్పగించాలని కోరారు. ఆయన వెంట మల్లేశం, చిన్నయ్య, తిరుపతి, సంతోష్, రవి, రఘువీర్ రెడ్డి, అర్జున్, రాజన్న, నాయక్, నరేష్ నాయక్, సుధాకర్ ఉన్నారు.

నేటి నుంచి కాలభైరవ ప్రాణప్రతిష్ఠ మహోత్సవాలు



హనుమాన్ అలయంలో ఏర్పాట్లు

సిరిసిల్ల రూరల్, ఏప్రిల్ 12: సిరిసిల్ల పట్టణంలోని గాంధీ నగర్ హనుమాన్ అలయంలో కాలభైరవ ప్రాణ ప్రతిష్ఠతోపాటు కలశంపూజ, కుంభాభిషేక మహోత్సవాలు శనివారం నుంచి ప్రారంభంకానున్నాయి. ఇందు కోసం ఆలయంలో కాలభైరవ గుడితో పాటు ప్రతిష్ఠ కోసం ఏర్పాట్లు శ్రీభక్తాంజనేయ రుక్మిణి విఠలేశ్వర స్వామి ట్రస్టు ఆధ్వర్యంలో మూడు రోజులుపాటు మహోత్సవాలను నిర్వహించనున్నారు. అలయంలో శనివారం ఉదయం శాన్తిపాఠం, స్వస్తివాచనంబుత్విగ్వరణం, యాగశాల ప్రవేం దేవతాహ్వానం, గణేశ, మాతృక యోగిని, వాస్తు క్షేత్రపాలక సర్వతో భద్ర మండల స్థాపన ప్రధాన కలశ స్థాపనతోపాటు అగ్ని ప్రతిష్ఠ స్థాపిత దేవతాహవనం, ఆదివారం మూల మంత్ర హవనం, సోమవారం యంత్ర ప్రతిష్ఠ విగ్రహ ప్రాణ ప్రతిష్ఠి నేత్రోన్మాలనం కార్యక్రమాలను పూజారి రాచర్ల రఘురామశర్మ ఆధ్వర్యంలో శ్రీకాల భైరవస్వామి యంత్ర ప్రతిష్ఠవి గ్రహ ప్రతిష్ఠా చేయడం జరుగుతుందని వార్డు కౌన్సిలర్ గుండ్లపల్లి నీరజా పూర్ణచందర్ తెలిపారు.

సీతారామచంద్ర స్వామి కల్యాణోత్సవానికి ఏర్పాట్లు

కోదండ రామాలయంలో పారిశుధ్య కార్యక్రమాలు

మెట్‌పల్లి, ఏప్రిల్, 12 : పట్టణంలోని కోదండ రామాలయంలోని స్వామి వారి కల్యాణ మహోత్సవానికి ఆలయంలో ఏర్పాట్లు చేయిస్తున్న నిర్వహకులు, ఈనెల 17న శ్రీరామ నవమి పురస్కరించుకొని శుక్రవారం కోదండ రామాలయం, పరిసరలను మున్సిపల్ కార్మికులు శుభ్రం చేసారు. కొలిచన వారి కోరికలకు వరాలనిచ్చే పుణ్య క్షేత్రంగా కోదండ రామాలయం పేరు గావిచింది. ప్రతి ఏటా శ్రీరామ నవమికి సీతారామచంద్ర స్వామి కల్యాణ మహోత్సవం నిర్వహకులు వైభవంగా జరుపుతారు. ఈ వేడుకలకు మండలంలోని పలు గ్రామాల నుంచి భక్తులు వేల సంఖ్యలో పాల్గొంటారు. స్వామి వారి కల్యాణ మహోత్సవానికి ఆలయాభివృద్ధి కమిటీ సభ్యులు వారం రోజుల నుంచి ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా స్వామి వారి కల్యాణ మహోత్సవంలో పాల్గొనే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా మెట్‌పల్లి మున్సిపల్ కమిషనర్ మోహన్ ఆదేశాల మేరకు ఆలయం, పరిసరాల్లోని పిచ్చి మొక్కలు చెత్తను తొలగించి డప్పింగ్ యార్డుకు తరలించారు. అనంతరం పరిసరాల్లో బ్లీచింగ్ పౌడర్‌ను జల్లారు. ఆలయంలో జరిగే వేడుకల్లో భక్తులకు మంచి నీటి సౌకర్యం, నీడ తదితర మౌలిక వసతులను కల్పించేందుకు మున్సిపల్ సిబ్బంది ముజీబ్‌కు కమిషనర్ ఆదేశించడంతో పారిశుధ్యం పనులు చేపట్టారు. ఇందులో భాగంగా పరిసరాల్లోని ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలు తొలగించి శుభ్రం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.



కోదండ రామాలయం పరిసరాల్లో పిచ్చిమొక్కలను తొలగిస్తున్న మున్సిపల్ కార్మికులు

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మెట్‌పల్లి, ఏప్రిల్, 12 : విద్యుత్ మరమ్మతుల కారణంగా పట్టణంలో నేడు విద్యుత్ అంతరాయం కలుగుతున్నందున వినియోగదారులు సహకరించాలని ట్రాన్స్‌కో ఏఈ రవి ఒక ప్రకటనలో కోరారు. పట్టణంలోని సబ్ స్టేషన్-2 పరిధిలోని కళానగర్, క్లబ్, దోబీఘాట్, సుల్తాన్‌పూర, రాంనగర్, ఆదర్శనగర్, సంఘం ఆసపత్రి, అయ్యప్ప ఆలయం, బ్రూక్లీన్ స్కూల్, డీడీ నగర్, రబ్బాని పురా, కుంట్ల, వాటర్ ట్యాంక్, డీసీఎమ్ఎస్, కొత్తబస్టాండ్, కేడీసీసీ బ్యాంక్, బాలకృష్ణనగర్, దుబ్బవాడ, కూరగాయల మార్కెట్, రామాలయం, రేగుంట, వెంకట్రావుపేట, రత్నాబాగు మొదలగు ఏరియాల్లో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నాం 2 గంటల వరకు విద్యుత్ నిలిపివేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

చలివేంద్రం ఏర్పాటు

మేడిపల్లి, ఏప్రిల్ 12: మేడిపల్లి మండల కేంద్రంలోని మదీన మజీద్ కమిటీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చల్లటి నీళ్లను బాటసారులకు అందజేశారు. ప్రజల దాహం తీర్చేందుకు శుద్ధ జలం ఏర్పాటు చేశామని అన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు అన్సర్ అలి, మహమ్మద్ అఖీల్, మసూద్, మదర్‌వలీ(బాబ), ముంతాజ్, అబ్దుల్ రహెమాన్, రసూల్, స్థానికులు శేఖర్, రాకేష్, లక్ష్మినర్సయ్య, ఉదయ్‌కుమార్, గంగరాజం, రాజయ్య పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి చేయూత

మేడిపల్లి, ఏప్రిల్ 12: మేడిపల్లిలో మార్కండేయ సేవా సమితి ఆధ్వర్యంలో ఒక నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మేడిపల్లికి చెందిన నిరుపేద కుటుంబంలో ఒకరు ఇటీవలే మృతి చెందారు. వారికి సమితి సభ్యులు ఆర్థిక సహయాన్ని అందజేశారు. కార్యక్రమంలో వీరబత్తిని శేఖర్, బలరాం, నాగరాజు,గంగాధర్, రమేష్, మహేష్, కిరణ్, నరేష్ పాల్గొన్నారు.

కొప్పుల ఈశ్వర్ గెలుపునకు కృషి చేయాలి

వెల్గటూర్, ఏప్రిల్ 12: రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ గెలుపుకు ప్రతీ ఒక్క కార్యకర్త కృషి చేయాలని పలువురు నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం వెల్గటూర్‌లో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రాంచంద్రంగౌడ్ ఆధ్యక్షతన బీఆర్‌ఎస్ కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఈ ప్రాంతానికి చేసిన అభివృద్ధిని, పేద ప్రజలకు అందిన పథకాలను వివరించి ఎంపీగా అధిక మెజార్టీతో గెలిపించేలా ప్రతీ ఒక్కరు సైనికుడిలా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మి లింగయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్, బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి జూపాక కుమార్, గూడ రాంరెడ్డి,గంద్ర నర్సింగారావు, కృష్ణారెడ్డి, రామన్న, రాజమ్మ పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత

పెగడపల్లి, ఏప్రిల్ 12 : తమతో పాటు కలసి చదువుకున్న మిత్రుడు ఆర్థిక సమస్యలతో ఆత్మహత్య చేసుకుని మరణించగా తమ వంతుగా ఆర్థిక సాయం అందించి ఆదుకున్నారు బతికెపల్లికి చెందిన పూర్వ విద్యార్థులు. పెగడపల్లి మండలంలోని బతికెపల్లి గ్రామానికి చెందిన వడుకాపురం భాస్కర్ ఆర్థిక ఇబ్బందులతో గత నెలలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. దీంతో అతని మీదనే ఆధారపడిన తల్లిదండ్రులు, భార్య, ఇద్దరు కుమారుల పరిస్థితిని చూసి చలించిన 1996-97 పదవతరగతి బ్యాచ్ మిత్రబృందం శుక్రవారం రూ. 10 వేల ఆర్థిక సాయం అందించి తమ ఉదారతను చాటుకున్నారు.

ఆర్థిక సాయం అందజేసిన వారిలో జక్కుల రవి, బషీరొద్దీన్, గౌరయ్య, కుమారస్వామి, శ్రీనివాస్, నరేష్, మారుతి, సత్యం ఉన్నారు.

అలయన్స్ క్లబ్ కార్యవర్గం ఎంపిక



ప్రమాణ స్వీకారం చేస్తున్న అలయన్స్ క్లబ్ సభ్యులు

కోరుట్ల రూరల్, ఏప్రిల్ 12 : మండలంలోని అయిలాపూర్ గ్రామ అలయన్స్ క్లబ్ కార్యవర్గాన్ని ఎంపిక చేసినట్లు జిల్లా అధ్యక్షుడు కటుకం సురేంధర్ తెలిపారు. గ్రామ అధ్యక్షుడుగా చాట్ల రాజరాం, ఉపాధ్యక్షుడుగా బోల్లపెల్లి శ్రీనివాస్‌గౌడ్‌ను నియమిస్తున్నట్లు కటుకం సురేంధర్ శుక్రవారం తెలిపారు. చాట్ల రాజరాం, బోల్లపెల్లి శ్రీనివాస్ గౌడ్‌కు నియమాకం పత్రం అందించి ప్రమాణ స్వీకారం చేయించినట్లు క్లబ్ సభ్యులు తెలిపారు. తమ నియామకాలకు సహాకారం అందించిన క్లబ్ సభ్యులకు రాజరాం, శ్రీనివాస్ గౌడ్‌లు కృతజ్ఞతలు తెలిపారు.